

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 287 శుక్రవారం 16 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

ఢిల్లీలో సీజేపీ నిరసన..

అడ్డుకోలేమన్న హైకోర్టు



- ఎన్నికల అవకతవకల ఆరోపణలపై సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ
- ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం



జగన్‌కు బిగ్‌షాక్

- అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణ షురూ
- జగన్ అక్రమస్తుల కేసులో ఈడీ పిటిషన్లపై సీబీఐ కోర్టు రోజువారీ విచారణ
- అరబిందో, హెటిరో సంస్థల కేసులో జగన్ డిఛార్జీ పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది.
- ప్రధాన నిందితుడు జగన్ దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌పై ఆయన తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు

‘సర్’ వివాదం.. 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ‘స్పెషల్ సమ్మరీ రివిజన్’

- తెలుగు రాష్ట్రాలకు త్వరలో ప్రకటన
- ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం
- 17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం
- 2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం
- ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు తర్వాత షెడ్యూల్ ప్రకటన



ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయం


- సంక్షేమం నుంచి స్వావలంబన దిశగా.. ఇదే మా విధానం: సీఎం చంద్రబాబు
- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం ‘స్వయం ఏపీ’ బ్రాండ్ ఆవిష్కరణ
- మహిళలను సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు
- రాబోయే ఐదేళ్లలో మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి ప్రణాళిక



అమరావతి

మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, సంపద సృష్టికర్తలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో వేదిక కల్పిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ‘స్వయం ఏపీ’ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల వేళ ఇంద్రకీలాద్రి సాక్షిగా ఈ మేళా నిర్వహించడం నగరానికి మరింత శోభను తెచ్చిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి, ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన - మిగతా3లో

కూటమి పార్టీల సీట్ల సర్దుబాటు ఖరారు



- స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి జాబితా వచ్చేసింది
- మొత్తం 17 కార్పొరేషన్లలో 11 టీడీపీకి, 4 జనసేనకు, 2 బీజేపీకి కేటాయింపు
- 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోనూ టీడీపీకి సింహభాగం
- విజయవాడ, కాకినాడ జనసేనకు.. రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్లు బీజేపీకి
- స్థానిక సమరానికి రెండేళ్ల ముందుగానే పక్కా ప్రణాళికతో సిద్ధమైన కూటమి

అమరావతి

రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి అధికార పక్ష కూటమి సమరశంఖం పూరించింది. సుదీర్ఘ చర్చలు, నియోజకవర్గాల వారీ సమీక్షల అనంతరం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ల మధ్య మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల స్థానాల కేటాయింపు ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. క్షేత్రస్థాయి బలాబలాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని మూడు పార్టీల అగ్రనేతలు స్థానాల పంపకంపై తుది నిర్ణయానికి వచ్చారు. మొత్తం స్థానాల్లో సింహభాగాన్ని తెలుగుదేశం పార్టీ దక్కించుకోగా, ఆ తర్వాత స్థానాల్లో జనసేన, బీజేపీలు పోటీ చేయనున్నాయి. తాజా ఒప్పందం - మిగతా3లో



లక్ష్యం నెరవేరింది.. నక్సలిజం ముగిసింది

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలి
- ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయి
- దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడం మాత్రమే సరిపోదు
- ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది

దేశంలో 4 కొత్త రైళ్లు, 3 పొడిగింపులు.. 12 కొత్త హాల్టులు

- దేశవ్యాప్తంగా 4 కొత్త రైలు సర్వీసులకు రైల్వే బోర్డు ఆమోదం
- ప్రయాణికుల సౌలభ్యం కోసం 3 రైళ్లను పొడిగించాలని నిర్ణయం
- మరో 12 ముఖ్యమైన రైళ్లకు కొత్తగా హాల్టింగ్ స్టేషన్ల ఏర్పాటు
- త్వరలో తేదీలను ప్రకటించనున్న సంబంధిత రైల్వే జోన్లు





మున్సిపల్ పోరుకు వైసీపీ అభ్యర్థులు ఖరారు

- మేయర్, ఛైర్మన్ అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల
- మేయర్లు, ఛైర్మన్ల పూర్తి జాబితాను విడుదల చేసిన వైసీపీ అధిష్ఠానం
- వైఎస్ జగన్ ఆమోదంతో తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన
- జాబితాలో మహిళలు, బీసీ, ఎస్సీ వర్గాలకు గణనీయమైన ప్రాధాన్యం
- 7 కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు అభ్యర్థుల పేర్లు వెల్లడి

మనం చేసి చూపిద్దాం

- ఏషియన్ గేమ్స్ హీరోలకు ప్రధాని మోదీ కొత్త నినాదం
- ఆసియా క్రీడల పతక విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక భేటీ
- క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన ప్రధానమంత్రి
- భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ పవర్‌హౌస్‌గా మారుస్తామని ఉద్ఘాటన
- క్రీడా మౌలిక వసతుల ఆధునికీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- మహిళల హాకీ, క్రికెట్, కబడ్డీ జట్ల చారిత్రక విజయాలపై ప్రశంసలు



మున్సిపల్ పోరుకు వైసీపీ అభ్యర్థులు ఖరారు..

ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల సమరానికి వైసీపీ పూర్తిస్థాయిలో సిద్ధమైంది. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులను, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ఛైర్మన్ అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం అధికారికంగా పత్రికా ప్రకటన ద్వారా అభ్యర్థుల పూర్తి జాబితాను విడుదల చేసింది. మొత్తం 27 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, సామాజిక సమీకరణాలు, మహిళా ప్రాతినిధ్యానికి పెద్దపీట వేసినట్లు స్పష్టమవుతోంది.

7 కార్పొరేషన్లకు మేయర్ అభ్యర్థులు వీరే:

వైసీపీ ప్రకటించిన జాబితా ప్రకారం, ఏడు కీలక నగర పాలక సంస్థలకు మేయర్ అభ్యర్థులను ఖరారు చేశారు.

విజయనగరం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): కోలగట్ల శ్రావణి (వైశ్య)

విశాఖపట్నం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వరుదు కల్యాణి (కాపు వెలమ)

ఏలూరు (బీసీ): గంటా మోహన్ రావు (తూర్పు కాపు)

మచిలీపట్నం (బీసీ – మహిళ): లంకా జ్యోతి (తూర్పు కాపు)

ఒంగోలు (అన్‌రిజర్వ్‌డ్): కుప్పం ప్రసాద్ (వైశ్య)

నెల్లూరు (అన్‌రిజర్వ్‌డ్): ఆనం విజయ్ కుమార్ రెడ్డి (రెడ్డి)

కడప (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బండి దీప్తిరెడ్డి (రెడ్డి)

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ అభ్యర్థులు:

రాష్ట్రవ్యాప్తంగా 14 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు ఛైర్మన్ అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది.

మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల జాబితా:

ఇచ్ఛాపురం (బీసీ – మహిళ): పిలక రాజ్యలక్ష్మి (రెడ్డిక)

పలాస-కాశీబుగ్గ (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): తలసు శ్రీ పద్మ (కళింగ వైశ్య)

నర్సీపట్నం (బీసీ – మహిళ): చింతకాయల అనిత (కాపు వెలమ)



యలమంచిలి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): బొద్దపు తులసి (కాపు)

తుని (బీసీ – మహిళ): పిట్ల రామ తులసి (శెట్టిబలిజ)

కొవ్వూరు (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మన్నె పద్మ (కమ్మ)

రామచంద్రాపురం (బీసీ): చింతపల్లి నాగేశ్వరరావు (శెట్టిబలిజ)

కొండపల్లి (ఎస్సీ – మహిళ): నల్లమోతు తేజస్విని (మాదిగ)

తెనాలి (అన్‌రిజర్వ్‌డ్): మద్దాలి శేషాచలం (వైశ్య)

చీరాల (ఎస్సీ – మహిళ): డాక్టర్ ఇస్తార్ల షెర్లీ (మాల)

బద్వేల్ (అన్‌రిజర్వ్‌డ్): రాచపూడి వెంకట సాయి కృష్ణ (వైశ్య)

ప్రొద్దుటూరు (అన్‌రిజర్వ్‌డ్): పొరెడ్డి నరసింహారెడ్డి (రెడ్డి)

పులివెందుల (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): వైయస్ ప్రమీలమ్మ (రెడ్డి)

మదనపల్లె (బీసీ): జింకా చలపతి (బోయ)

నగర పంచాయతీ ఛైర్మన్ అభ్యర్థులు:

యలేశ్వరం (ఎస్సీ – మహిళ): బదిరెడ్డి ఆశాలత (మాదిగ)

వుయ్యూరు (ఎస్సీ): పైడముక్కల దివ్య (మాదిగ)

గురజాల (అన్‌రిజర్వ్‌డ్): పోలు వీరారెడ్డి (రెడ్డి)

కనిగిరి (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): పులి శాంతి రెడ్డి (రెడ్డి)

బుచ్చిరెడ్డిపాలెం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): షేక్ షకీలా బేగం (ముస్లిం)

కమలాపురం (అన్‌రిజర్వ్‌డ్ – మహిళ): మార్జుల కవిత (రెడ్డి)

పార్టీ విడుదల చేసిన ఈ జాబితాలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించారు. మొత్తం 27 స్థానాల్లో 14 స్థానాలు మహిళలకే కేటాయించడం విశేషం. అదేవిధంగా, బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు కూడా గణనీయమైన సంఖ్యలో అవకాశాలు ఇచ్చారు. ఈ ప్రకటనతో ఆయా నగరాలు, పట్టణాల్లో ఎన్నికల సందడి అధికారికంగా మొదలైంది. పార్టీ ప్రకటించిన అభ్యర్థులు త్వరలోనే నామినేషన్లు దాఖలు చేసి,

హాట్‌కేకుల్లా విశాఖ ఉక్కు ప్లాట్ల అమ్మకం

విశాఖపట్నం : ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి ఆస్తుల విక్రయ ప్రక్రియ ఊరటనిస్తోంది. నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని ప్రముఖ ప్రాంతాలలో ఉన్న ప్లాట్ల ఈ-వేలానికి రియల్ రంగం నుంచి ఊహించని స్థాయి స్పందన లభించింది. ముఖ్యంగా నగరంలోని వ్యూహాత్మక ప్రాంతమైన హెచ్‌బీ కాలనీలో స్టీల్ ప్లాంట్‌కు చెందిన నిరుపయోగ భూముల విక్రయం కోసం నిర్వహించిన తొలి విడత ఆన్‌లైన్ వేలం ప్రక్రియ అత్యంత విజయవంతంగా ముగిసింది.తొలి విడతలో భాగంగా ఉంచిన ప్లాట్లను సొంతం చేసుకునేందుకు కొనుగోలుదారులు పోటీపడ్డారు. అధికారిక సమాచారం ప్రకారం, మొత్తం 150 ప్లాట్లను విజయవంతంగా విక్రయించగా, దీని ద్వారా ఏకంగా రూ. 366 కోట్లకు పైగా భారీ ఆదాయం సమకూరింది. మేనేజ్‌మెంట్ అంచనా వేసిన అంచనా ఆదాయం కంటే ఈ మొత్తం గణనీయంగా ఎక్కువగా ఉంది . విశాఖ నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఏ స్థాయిలో ఉందో ఈ వేలం ఫలితాలు మరోసారి రుజువు చేశాయి.ఈ వేలంలో అత్యధికంగా కొన్ని ప్రముఖ ప్రాంతాల్లో గజం ధర ఏకంగా రూ. 1.80 లక్షలకు పైగా పలికింది. జాతీయ రహదారికి సమీపంలో, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్న ప్రదేశాల్లో ఈ ప్లాట్లు ఉండటంతో వ్యాపార వర్గాలు, పెట్టుబడిదారులు వీటిని దక్కించుకునేందుకు ఎగబడ్డారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆర్ఐఎన్ఎల్ భూములకు ఈ స్థాయిలో ఆదరణ లభించడం ప్లాంట్ ఆర్థిక పునరుజ్జీవనానికి



పెద్దపీట వేస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.నిరర్థక ఆస్తులను నగదుగా మార్చుకునే వ్యూహంలో భాగంగా చేపట్టిన ఈ ఈ-వేలం ద్వారా ప్లాంట్‌కు తక్షణ ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఏర్పడింది. తొలి విడత విజయం ఇచ్చిన జోరుతో, మిగిలిన భూముల విక్రయానికి సంబంధించి తదుపరి దశ ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను సద్వినియోగం చేసుకుంటూ ఆర్జించిన ఈ ఆదాయం విశాఖ ఉక్కు మనుగడకు కొంతవరకు ఊతమిస్తుందనడంలో సందేహం లేదు.

ట్వీట్లతో పోటీ లెక్క తేల్చేస్తున్న పెద్దలు

విజయవాడ : తమిళనాడు ముఖ్యమంత్రిగా తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన విజయ్ పర్యటన రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. అయితే విజయ్ పర్యటనలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్కడా కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విజయ్ విజయవాడ టూర్ షెడ్యూల్ ఖరారైనప్పుడు .. ఆయన వ్యక్తిగతంగా పవన్‌తో భేటీ అవుతారని, లేదంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగే అధికారిక సమావేశంలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని జోరుగా ప్రచారం జరిగింది. తీరా చూస్తే, చంద్రబాబుతో జరిగిన జల చర్చల్లో గానీ, పున్నమి ఘాట్ వద్ద జరిగిన విజయవాడ ఉత్సవ్ 2.0 వేదికపై గానీ పవన్ అస్సలు కనిపించలేదు.పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చినప్పుడు.. అదీ సినిమా రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఒక స్టార్ లీడర్ ఏపీకి విచ్చేసిన వేళ, అదే సినీ నేపథ్యం, ప్రజాదరణ ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా అధికారిక కార్యక్రమాల్లో భాగస్వామి అయి ఉంటే హుందాగా ఉండేదన్న అభిప్రాయం సాధారణ ప్రజల్లో, అభిమానుల్లో వ్యక్తమైంది. పైగా విజయవాడ నడిబొడ్డున జరిగే సాంస్కృతిక వేడుకలకు ఉప ముఖ్యమంత్రి హాజరు కాకపోవడం వెనుక ఏదైనా ప్రోటోకాల్ సమస్య ఉందా లేక రాజకీయ కారణాలు ఉన్నాయా అన్న ప్రశ్నలు సోషల్ మీడియాలో వెల్లువెత్తాయి. ఏపీ సర్కార్ తరఫున మున్సిపల్ మంత్రి నారాయణ, ఇతర అధికారులు ముందుండి కార్యక్రమాలను నడిపించారే తప్ప, పవన్ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు.పవన్ కల్యాణ్ ఈ పర్యటనకు కావాలనే దూరంగా ఉండటం వెనుక ఒక బలమైన రాజకీయ, ఆత్మగౌరవ కోణం దాగి ఉందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. విజయ్ గెలుపును నే సోషల్ మీడియా ట్రోలర్లు పవన్ కల్యాణ్‌ను విజయ్‌తో పోల్చుతూ తీవ్రస్థాయిలో కించపరిచే ప్రయత్నం చేశారు. విజయ్ ఏకంగా సొంతంగా అధికారంలోకి వచ్చారని, పవన్ మాత్రం



ఇతర పార్టీల పంచన చేరి డిప్యూటీ సీఎం పదవితో సరిపెట్టుకున్నారంటూ నీచమైన పోలికలతో ట్రోలింగ్ వార్ నడిపారు. ఇప్పుడు ఒకవేళ విజయ్‌ను కలవడానికి వెళ్లినా, లేదా పక్కన నిలబడినా.. డిజిటల్ మాధ్యమాల్లో మళ్లీ పనిగట్టుకుని లేనిపోని పోలికలు తెచ్చి వ్యక్తిత్వ హననానికి దిగుతారన్న ముందస్తు అంచనాతోనే పవన్ వ్యూహాత్మకంగా తప్పుకున్నట్లు తెలుస్తోంది.తన ప్రమేయం వల్ల మీడియా ఫోకస్ అసలు చర్చలైన తెలుగుగంగ, గోదావరి?కావేరి జలాల నుంచి పక్కదారి పట్టి.. అనవసరమైన స్టార్ వార్స్ , పొలిటికల్ ట్రోలింగ్‌గా మారకూడదన్న ఉద్దేశంతోనే పవన్ కల్యాణ్ పూర్తి పరిపక్వతతో వ్యవహరించారని భావిస్తున్నారు. ప్రత్యర్థులకు ఎలాంటి రాజకీయ ఆయుధాన్ని చేతికి ఇవ్వకూడదన్న వ్యూహంతోనే ఈ టూర్‌కు పూర్తిగా దూరంగా ఉంటూ, ప్రభుత్వం తరఫున చంద్రబాబు?విజయ్ భేటీ సజావుగా సాగేలా చేశారని అంటున్నారు. ఇద్దరు సౌత్ ఇండియన్ సూపర్ స్టార్లు రాజకీయ వేదికపై ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని ఆశపడిన అభిమానులకు నిరాశే మిగిలినప్పటికీ, పవన్ తీసుకున్న ఈ దూరపు నిర్ణయం విమర్శకుల నోళ్లు మూయించేలా వ్యూహాత్మక అడుగుగానే నిలిచిందని అనుకోవచ్చు.

కూటమి పార్టీల సీట్ల సర్దుబాటు ఖరారు

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం కూటమి భాగస్వామ్య పక్షాలకు కేటాయించిన స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి.

కార్పొరేషన్ల వారీగా పంపకాలు

రాష్ట్రంలోని కీలకమైన మున్సిపల్ కార్పొరేషన్ల పంపకాల్లో తెలుగుదేశం పార్టీ పైచేయి సాధించింది. మొత్తం కార్పొరేషన్లలో టీడీపీ 11 స్థానాల్లో, జనసేన 4 స్థానాల్లో, బీజేపీ 2 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దించనున్నాయి.

తెలుగుదేశం పార్టీ (11): విజయనగరం, గ్రేటర్ విశాఖపట్నం, మచిలీపట్నం, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, తిరుపతి, చిత్తూరు.

జనసేన పార్టీ (04): శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ.

భారతీయ జనతా పార్టీ (02): రాజమండ్రి, అనంతపురం.

మున్సిపాలిటీల కేటాయింపు ఇలా : ఉమ్మడి జిల్లాల వారీగా, స్థానిక ప్రాధాన్యతలను బట్టి మున్సిపాలిటీలను కేటాయించారు.

జనసేన పోటీ చేసే మున్సిపాలిటీలు (21) : ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు రాయలసీమలోని కొన్ని కీలక పురపాలక సంఘాలను జనసేన కైవసం చేసుకుంది.

ఉత్తరాంధ్ర : పాలకొండ, రాజాం, సాలూరు.

ఉమ్మడి తూర్పు గోదావరి : తుని, గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, అమలాపురం, ముమ్మిడివరం.

ఉమ్మడి పశ్చిమ గోదావరి : నిడదవోలు, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం.

కృష్ణా, గుంటూరు జిల్లాలు : తిరువూరు, పెడన, తెనాలి, చిలకలూరిపేట.

ప్రకాశం, రాయలసీమ : దర్శి, మడకశిర, పుట్టపర్తి, పుత్తూరు.

బీజేపీ పోటీ చేసే మున్సిపాలిటీలు (07) :పలు జిల్లాల్లో పట్టున్న స్థానాలను కమలం పార్టీ దక్కించుకుంది.

కోస్తాంధ్ర : నెల్లిమర్ల, యలమంచిలి, బాపట్ల, కావలి, గూడూరు (నెల్లూరు జిల్లా).

రాయలసీమ, ప్రకాశం : కూటమి గిద్దలూరు, ఎర్రగుంట్ల, గూడూరు (కర్నూలు).

సమన్వయంతో ముందుకు : సీట్ల సర్దుబాటు ముగియడంతో కూటమి శ్రేణులు క్షేత్రస్థాయిలో ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ఎక్కడా అసమ్మతికి తావులేకుండా, అంతర్గత విభేదాలను పక్కనబెట్టి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కూటమి విజయకేతనం ఎగరేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

గ్రామాలే ఉపాధి కేంద్రాలుగా..

రాష్ట్రంలో 1.10 కోట్ల మంది సభ్యులతో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు (డ్వాక్రా) ఉన్నాయని, ఇవి ఏటా రూ.69 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని చంద్రబాబు వివరించారు. నిన్నటి పొదుపు సంఘాలు నేడు వ్యాపార సంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయని, భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ మేళాలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని, ఇది కేవలం ప్రదర్శన కాదని, గ్రామీణ ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా తొలి అడుగని పేర్కొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ, కొత్త వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహిళలకు సూచించారు.



సాంకేతికతతో ప్రపంచ మార్కెట్‌కు..

'స్వయం ఏపీ' బ్రాండ్ ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేస్తామని చంద్రబాబు తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకున్నప్పుడే 'వికసిత్ భారత్' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. మహిళల భద్రత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూనే, వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఒక ఉపాధి కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు బిగ్‌షాక్

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో ఈడీ పిటిషన్లపై సీబీఐ కోర్టు రోజువారీ విచారణ ప్రారంభించింది. అరబిందో, హెటిరో సంస్థల కేసులో జగన్ దాఖలు చేసిన డిశ్చార్జీ పిటిషన్‌పై సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడు జగన్ దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌పై ఆయన తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు వర్తించదని, క్రిమినల్ కేసు తేలకుండా ఈడీ కేసు నమోదు చేయడం చెల్లదని ఆయన వాదించారు.

జగన్ అక్రమాస్తులకు సంబంధించి 2006 నుంచి 2021 వరకు ఈడీ తొమ్మిది ఛార్జిషీట్లు దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్ల అన్నింటిలోనూ జగన్ ఏ1 నిందితుడిగా ఉన్నారు. జగన్ కేసుల్లో అటు సీబీఐ దాఖలు చేసిన 11 ఛార్జిషీట్లపై మాత్రమే ఇప్పటి వరకు రోజువారీ విచారణ చేపడుతోంది. ఈ విచారణ పూర్తయిన తర్వాతే ఈడీ కేసుల విచారణ ప్రారంభమవుతుందన్న ఉద్దేశంతో ఈడీ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసింది. సీబీఐ కోర్టులో తాము నమోదు చేసిన 9 కేసుల విచారణలో కదలిక లేదని ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇకపై ఈడీ కేసుల్లోనూ రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు అంగీకరించింది. సీబీఐ, ఈడీ కేసులపై కోర్టుకు లభించే సమయాన్ని బట్టి రెండింటిపై విచారణ చేపడుతున్నారు.



వాస్తవ ధర కంటే అధికంగా పెట్టుబడులు

వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా హెటిరో, అరబిందోలకు తెలంగాణలోని జడ్చర్లలో చెరో 75 ఎకరాల భూకేటాయింపులకు ప్రతిఫలంగా అరబిందో, ట్రైడెంట్ రూ.10 కోట్లు, హెటిరో రూ.19 కోట్ల 50 లక్షలు ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాయని ఈడీ కేసు నమోదు చేసింది. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినందుకు ప్రతిఫలంగా లబ్ధిదారులు జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ తదితర కంపెనీల్లో షేర్ వాస్తవ ధర కంటే అధిక ప్రీమియంతో పెట్టుబడులు పెట్టారని ఈడీ వాదిస్తోంది.

సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా పీఎంఎల్ఏ కేసు నమోదు చేసిన ఈడీ ఈ ఒక్క కేసులోనే రూ.51 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. హెటిరో డ్రగ్స్‌కు చెందిన 35 ఎకరాల భూమి, రూ.3 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, అరబిందో ఫార్మాకు చెందిన 96 ఎకరాల భూమి, రూ.3 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జననీ ఇన్‌ఫ్రాకు చెందిన 13 ఎకరాలకు పైగా భూమి, జగతి పబ్లికేషన్స్‌కు చెందిన రూ.14.5 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఈడీ జప్తులో ఉన్నాయి.ముఖ్యమంత్రిగా ఉండగా హెటిరో, అరబిందోలకు తెలంగాణలోని జడ్చర్లలో చెరో 75 ఎకరాల భూకేటాయింపులకు ప్రతిఫలంగా అరబిందో, ట్రైడెంట్ రూ.10 కోట్లు, హెటిరో రూ.19 కోట్ల 50 లక్షలు ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాయని ఈడీ కేసు నమోదు చేసింది. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినందుకు ప్రతిఫలంగా లబ్ధిదారులు జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ తదితర కంపెనీల్లో షేర్ వాస్తవ ధర కంటే అధిక ప్రీమియంతో పెట్టుబడులు పెట్టారని ఈడీ వాదిస్తోంది.

సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా పీఎంఎల్ఏ కేసు నమోదు చేసిన ఈడీ ఈ ఒక్క కేసులోనే రూ.51 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. హెటిరో డ్రగ్స్‌కు చెందిన 35 ఎకరాల భూమి, రూ.3 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, అరబిందో ఫార్మాకు చెందిన 96 ఎకరాల భూమి, రూ.3 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జననీ ఇన్‌ఫ్రాకు చెందిన 13 ఎకరాలకు పైగా భూమి, జగతి పబ్లికేషన్స్‌కు చెందిన రూ.14.5 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఈడీ జప్తులో ఉన్నాయి.ముఖ్యమంత్రిగా ఉండగా హెటిరో, అరబిందోలకు తెలంగాణలోని జడ్చర్లలో చెరో 75 ఎకరాల భూకేటాయింపులకు ప్రతిఫలంగా అరబిందో, ట్రైడెంట్ రూ.10 కోట్లు, హెటిరో రూ.19 కోట్ల 50 లక్షలు ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాయని ఈడీ కేసు నమోదు చేసింది. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినందుకు ప్రతిఫలంగా లబ్ధిదారులు జగన్‌కు చెందిన జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ తదితర కంపెనీల్లో షేర్ వాస్తవ ధర కంటే అధిక ప్రీమియంతో పెట్టుబడులు పెట్టారని ఈడీ వాదిస్తోంది.

కమల్ అమృత్ వాణి-287



గోపనీయం పరస్యైవ విశ్వాసస్య నిధిర్భవేత్।
రహస్యరక్షణం ధర్మ: స్నేహస్య చ పరిరక్షణమ్॥
తాత్పర్యం. ఎవరైనా తమ మనసులోని విషయాన్ని మనతో పంచుకున్నప్పుడు, అది మనపై వారు ఉంచిన నమ్మకానికి గుర్తు.ఆ నమ్మకాన్ని కాపాడటం మన నైతిక బాధ్యత.ఇతరుల వ్యక్తిగత విషయాలను అనవసరంగా ప్రచారం చేయడం వారి మనసును గాయపరచడమే కాక సంబంధాలను దెబ్బతీస్తుంది. వినోదం కోసం చెప్పిన చిన్న మాట కూడా ఒకరి గౌరవానికి పెద్ద నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే మాటను యటపెట్టే ముందు దాని ప్రభావాన్ని ఆలోచించాలి.నమ్మకాన్ని నిలబెట్టే మౌనం బలహీనత కాదు;అది మన సంస్కారానికి, వ్యక్తిత్వానికి నిదర్శనం.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి

-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఉ
విస్తృత స్థాయి సమీక్ష
-క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పటిష్ట కార్యాచరణ
-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

కందుకూరు/పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసననభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయి కార్యాచరణపై నేతలతో సమగ్రంగా చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కూటమి



పార్టీల నాయకుల మధ్య సమన్వయం పెంచడం,ఎన్నికల సమరానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను సమాయత్తం చేయడం వంటి కీలక అంశాలపై దిశాని ర్దేశం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ఐక్యత, క్రమశిక్షణ,సమష్టి



కృషితో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండాను ఎగురవేయాలని నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ వారికి పట్టు వస్త్రాలు
సమర్పణ సాయిదంపతులు



సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 15

సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో దసరా బ్రహ్మోత్యావాలు అంగరంగ వైభోవాంగా సాగు తున్నాయి . ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీవారు 5 వ రోజు శ్రీ వామనావతార కల్పవృక్ష వాహనం పల్లకి సేవలో విహరించా నున్నారు. ఈ నేపధ్యంలో శ్రీ వారి సేవకుఉభయ దారులుగా స్వామి వారికి డాక్టర్ పీజో థెరపీ సాయి అశ్వినీ దంపతులు పట్టు వస్త్రాలున్ మర్పించారు. అనంతం ంస్వామి వారికి పంచామృత అభిషేకం ప్రధాన అర్చకులు విజయ రంగనాయకులు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయిదంపతులను అర్చక.స్వాములు అశ్వీరవచనము లు అందజేశారు.ఈ కార్యా క్రమం లో ఆలయ కమిటీ సభ్యులు నిర్వ హకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వనవిహారిణి దేవిగా వాసవి మాత దర్శనం

-భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు.. ఆకట్టుకున్న
శాస్త్రీయ నృత్య ప్రదర్శన

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):

వేంపల్లెలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదో రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాతను శ్రీ వనవిహారిణి దేవి, శ్రీ మోహినీ దేవి అలంకారాల్లో భక్తులకు దర్శన మిచ్చారు.ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.మాజీ జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ వాసవి కల్యాణ మండపం ఆవరణలో నెల్లూరుకు చెందిన మహాలక్ష్మి ఈవెంట్స్ బృందం నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.



మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ సిద్ధం

-చైర్మన్ అభ్యర్థుల పేర్లు అధిష్ఠానానికి పంపించాం: ధ్రువకుమార్‌రెడ్డి

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):

జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మూలమరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు పార్టీ నాయకులు ఈ విషయాన్ని వెల్లడించారు.మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులుగా దేవత వెంకటాంజలి, బూచుపాటి విజయ, పెండ్లూరు అనూష పేర్లను పార్టీ అధిష్ఠానానికి పంపించినట్లు తెలిపారు. అధిష్ఠానం ఎవరి పేరును ఖరారు చేసినా వారి తరఫున పోటీకి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అలాగే అన్ని వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులను నిలబెట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పులివెందుల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. వైకాపా, టీడీపీ పాలనలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. పులివెందుల పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాదరవల్లి, మండల అధ్యక్షుడు శివకళ్యాణ్‌రెడ్డి, లింగాల మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, మహిళా నాయకులు విజయ, అనూష తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని,రాస్తాను కాపాడి నాకు న్యాయం చెయ్యండి

-మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితురాలి నిరసన
-పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15

పులివెందుల మున్సిపల్ కార్యాలయ గేటు ఎదుట ఓ మహిళ గురువారం ధర్నాకు దిగి తన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలకు వెళితే ప్రభుత్వ స్థలాన్ని,రాస్తాను ఆక్రమిస్తున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ స్పందించకపోవడంతో ఆమె నిరసన బాట పట్టారు. ?బాధితురాలు ఎం.రాధిక (భర్త: బి.సి.ఆర్. మద్దిలేటి) తెలిపిన వివరాల ప్రకారం పులివెందుల పరిధిలోని సర్వే నంబర్లు 378/2 (0-12 సెంట్లు), 380/2 (0-3 సెంట్లు), 381/2 (0-7 సెంట్లు) కలిపి మొత్తం 0-22 సెంట్ల భూమికి సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నారు. అధికారుల ఎండార్స్‌మెంట్ ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఆ సర్వేను పూర్తి చేయలేదు. ఇదే అదనుగా భావించిన షేక్ జిలాని బాషా (తండ్రి: షేక్ అబ్దుల్ సాహెబ్) అనే వ్యక్తి తమ ఇంటికి ఉత్తరం వైపు ఉన్న ప్రభుత్వ స్థలంలో, రాస్తాలో మార్కింగ్ వేసి ఇంటి పునాదులు తవ్వుతూ ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.సుమారు 22 సెంట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు.?వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని,జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు తేల్చాలని,విలువైన ప్రభుత్వ భూమిని,రాస్తాను కాపాడి తమకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్థానిక కాలనీవాసులు కూడా ఆమె డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

కలాం గొప్ప దార్శనికుడు.. స్ఫూర్తి ప్రదాత

-యువతకు ఆయన జీవితం ఆదర్శం: డాక్టర్ తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత, క్షిపణి పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి అని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. స్వయంకృషి, ప్రతిభతో రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు కలాం ఎదిగిన తీరు యువతకు ఆదర్శమన్నారు. "కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి" అనే ఆయన సందేశం ప్రపంచవ్యాప్తంగా యువతను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. రక్షణ, అంతరిక్ష, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. అగ్ని, పృథ్వీ క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన గొప్ప శాస్త్రవేత్తగా దేశానికి సేవలందించారని గుర్తుచేశారు.నిరంతరం నేర్చుకోవాలనే తపన కలిగిన కలాం నిరాడంబరత, మానవీయత అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన జన్మదినమైన అక్టోబరు 15ను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు



అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వేమయ్య, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీ పీఠం వైసీపీదే

- వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15


వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట పులివెందులలో విజయకేతనం ఎగరేసేది వైసీపీనే,మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వైఎస్ ప్రమీలమ్మ గెలుపు నల్లేరుపై బండి నడకేనని పార్టీ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.వైఎస్ ప్రమీలమ్మ అభ్యర్థిత్వ ప్రకటనతో పులివెందుల వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నిండిందని,క్యాడర్ అంతా యుద్ధక్షేత్రంలో సైనికుల్లా కదం తొక్కేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పురపాలక పరిధిలో వైఎస్సార్ కుటుంబం,వైఎస్సార్‌సీపీ చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే కనిపిస్తోందని,ప్రజలతో ఉన్న ఆత్మీయ అనుబంధమే మనకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.వైఎస్ ప్రమీలమ్మ గెలుపే ఏకైక లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు ఒకే తాటిపై నడిచి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతీ గడపనూ తొక్కి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల ఆశీస్సులు పొందాలని దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో ప్రచార పర్వాన్ని మరింత ఉధృతం చేసి విపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కకుండా చేయడమే మన లక్ష్యమని హెచ్చరించారు.?పులివెందుల మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని,వైఎస్ ప్రమీలమ్మ భారీ మెజారిటీతో విజయం సాధించి మున్సివల్ చైర్‌వర్సన్‌గా బాధ్యతలు చేపడతారని రామ్ లక్ష్మణ్ రెడ్డి స్పష్టం చేశారు.



లలితా త్రిపురసుందరి దేవిగా చౌడేశ్వరి దేవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15

దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా గురువారం పులివెందులలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు ఉదయం ప్రత్యేక అభిషేకములు కుంకుమార్చనలు పూజలు నిర్వహి ంచారు.సాయంత్రము లలితా త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్,ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు మాట్లాడుతూ దశరా ఉత్సవాలు ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.. వ్యాధులను తరిమికొడదాం!





-సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-వైద్యాధికారి డాక్టర్ పుర్వజ, ఆరోగ్య శాఖ అధికారుల సూచనలు

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):

ప్రజలు ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాళ్లపల్లె వైద్యాధికారి డాక్టర్ పుర్వజ సూచించారు. గురువారం వేంపల్లె పట్టణంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.ప్రతి శుక్రవారాన్ని 'డ్రైడే'గా పాటిస్తూ ఇళ్లలోని నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి, శుభ్రంగా కడిగి ఎండబెట్టాలని డాక్టర్ పుర్వజ సూచించారు. దీనివల్ల దోమల గుడ్లు, లార్వా వృద్ధి చెందకుండా అరికట్టవచ్చన్నారు. ఇళ్ల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పాత టైర్లు, కుండలు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కవర్లలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. కూలర్లు, నీటి తొట్లను వారానికోసారి శుభ్రం చేసి ఎండబెట్టాలని సూచించారు.సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ, దోమలు ఇళ్లలోకి రాకుండా దోమతెరలు ఉపయోగించాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో దోమల నుంచి రక్షణ పొందేందుకు తగిన చర్యలు చేపట్టాలని, నిద్రించే సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని తెలిపారు.ఆరోగ్య విస్తరణ అధికారి ఫకృద్దీన్ మాట్లాడుతూ, దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జ్వరం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంకయ్య, అరుణాదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యంలో ప్రతిదాన్ని మతంతో ముడిపెట్టడం బాధాకరం.

-ఎ.పి మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె. జీవానందం.

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 15

లౌకిక ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రతి అంశాన్ని మతం కోణంలో చూడటం బాధాకరమని ఏపీ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె. జీవానందం అన్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆవ్ కీ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బూల్ బాషా ఆధ్వర్యంలో ముద్రించిన 'ఆవ్ కీ ఆవాజ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో ముస్లిం మైనారిటీల ప్రస్తుత స్థితిగతులు,దేశవ్యాప్తంగా వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రజాస్వామికవాదులు, సామాజిక కార్యకర్తలు,మేధావుల అభిప్రాయాలను సేకరించి పొందుపరిచినట్లు జీవానందం తెలిపారు.ఇది ఒక చర్చా వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో బాన్ రాష్ట్ర కార్యదర్శి తాతయ్య, ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి మారుతి శంకర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్, ఏఐసీసీ జిల్లా సీనియర్ నాయకుడు అజ్మతుల్లా, అన్వర్ బాషా, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, రమణ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

-ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నామినేషన్ల స్వీకరణ,

ఉపసంహరణ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి

కదిలించే వార్త , అక్టోబర్ 15:

మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లెలోని దొంతి లేఅవుట్ వద్ద మున్సిపల్ వాహన పార్కింగ్ సమీపంలో ఉన్న సహాయ ఎన్నికల అథారిటీ నూతన భవనంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ గదులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ప్రమీల కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియలు ఎటువంటి ఇబ్బందులు, లోటుపాట్లు





లేకుండా సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీలు చంద్రశేఖర్ రెడ్డి, మాధవ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా పులివెందుల పురపోరు

-అందించిన అభివృద్ధి ఫలాలు అందలమెక్కిస్తాయి అంటున్న వైకాపా

-అస్తవ్యస్త విధానాలను సరిచేస్తామంటున్న తెదేపా

-చైర్మన్ అభ్యర్థులే ప్రధాన ఆకర్షణగా ఇరు పార్టీల నేతలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకున్న పులివెందుల పుర పోరు ఆసక్తికరంగా మారగా అందించిన అభివృద్ధి ఫలాలు విజయనందిస్తాయన్న ధీమాతో వైకాపా ఉండగా అస్తవ్యస్త విధానాలతో అభివృద్ధిని దారిలో పెట్టేందుకు అవకాశం ఇవ్వాలని తెదేపా ప్రజలను అభ్యర్థిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో మున్సిపాలిటీ, పీఠాలను దక్కించుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ టీడీపి కూటమి మధ్య రాజకీయం ఊపందుకుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో అటు అధికార కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ), ఇటు ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో అభ్యర్థుల ఎంపికపై ఇరుపక్షాలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. మున్సిపల్ పీఠాలపై పట్టు సాధించేందుకు అటు అధికార కూటమి, ఇటు ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థుల బలాబలాలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుంటూ ప్రారంభిస్తుండగా, గత మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు, కూటమి





ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందనే ప్రచారంతో వైకాపా ప్రజల్లోకి వెళ్తున్నాయి. పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తన అభ్యర్థిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మను ప్రకటించింది. వైఎస్ కుటుంబానికి చెందిన ఈ కంచుకోటలో టీడీపీ బలమైన పోటీ అభ్యర్థిని బరిలోకి దింపుతున్నారు. ఇటీవల జరిగిన పులివెందుల రూరల్ జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ఎం. లతా రెడ్డి విజయం సాధించారు. దీంతో వైఎస్సార్‌సీపీ ఈ మున్సిపల్ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 40 వార్డులున్న పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య నువ్వానేనా అన్నట్టు రాజకీయ పోరు నడుస్తోంది. పులివెందులలో ఎన్నికలంటేనే రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా పురపాలక సంఘం ఏర్పడినాటి నుండి ఇక్కడి ఎన్నికలు ఏకపక్షంగా సాగుతున్నప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీటెక్ రవి నేతృత్వంలో తెదేపా ఉంచుకొని జడ్పిటిసి

ఎన్నికల విజయాలను పునరావృతం చేసేలా అడుగులు వేస్తున్న నేపథ్యంలో తాజాగా 2026 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి రాజకీయ సమీకరణాలు పార్టీల ఎత్తుగడలు ప్రాధాన్యతను సంచరించుకున్నాయి. 2006లో పులివెందుల మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి పంచాయతీ పై తిరుగులేని పట్టు సాధించిన వయసు కుటుంబీకులు వైయస్ మనోహర్ రెడ్డి సర్పంచ్ గా వ్యవహరిస్తూ పులివెందుల మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, అనంతరం జరిగిన ఎన్నికలలో కూడా అనేకమార్లు విజయాలను అందుకున్న నేపథ్యంలో పులివెందుల ప్రజలు యథావిధిగా వైఎస్ కుటుంబానికి అండదండలు అందిస్తారా లేక తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలలోకి చుచుకెళు న్న తెదేపా పార్టీని ఆదరిస్తారా అన్నది వేచి చూడాల్సిన సమయం ఆసన్నమైనదని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కన్నుల కనువిందుగా దేవి శరన్నవరాత్రి వేడుకలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 15

సింహాద్రి పురం లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు లో భాగంగా శ్రీ వారు ఐదో రోజు గురువారం వామనావతారం కల్పవృక్ష వాహన వల్లకి సేవలో మాడ వీధుల్లో విహరించారు. దివ్య మంగళ దర్శనం తో గోవింద నామ స్మరణ వీధులు మారు మ్రోగాయి పాతూరు చౌడేశ్వరి దేవి అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తుల ను కను విందుచేశారు.మధ్యాహ్నం ఆలయ కమిటీ దాతల సహ కారం లతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంనిర్వ హించారు. అలాగే బైపాస్ రోడ్డు చౌడేశ్వరి దేవీ అమ్మవారు. కూడా శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా చాక్లెట్ తో అలంక అలంకరించారు . గ్రామ దేవత పెద్దమ్మ తల్లి శ్రీ శాకాంబరీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు ఆయా ఆలయాల వద్ద భజనలు కుంకుమార్చన పూజలు పంచ మృత అభిషేకం పూజలు నిర్వ హించారు వివిధ రకాల ప్రసాదాలు ను దాతలు ఆలయ కమిటీ వారు పంపిణీ చేశారు ఆయా కార్యక్రమాల లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శన భాగ్యం పొందారు.





అనుభవంతో కూడిన అభివృద్ధిని అందిస్తాం

-వైకాపా పార్టీని ఆదరించండి

-27వ వార్డు ఎన్నికల ప్రచారంలో ప్రమీలమ్మ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15

గడచిన 30 సంవత్సరాలుగా పులివెందుల పట్టణంలో అనుభవంతో కూడిన ఆలోచనలతో అభివృద్ధి చేస్తున్నామని కారణంగా మున్సిపల్ ఎన్నికలలో వైకాపా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పులివెందుల వైకాపా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు.





పులివెందుల పట్టణ పరిధిలోని 27వ వార్డు పరిధిలో వైకాపా నేతలతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, కూటమి ప్రభుత్వ హయాంలో నిర్వహణలోపంతోపట్టణాన్ని అన్ని విధాలుగా అంధకారంలోకి నెట్టారని రానున్న ఎన్నికలలో వైకాపా పార్టీ తరపున కౌన్సిల్ అభ్యర్థికి మరియు చైర్మన్ అభ్యర్థికి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణి దేవి, మాజీ కౌన్సిలర్లు భార్గవి, లక్ష్మీ ప్రసన్న, అరుణ, కుప్పాల రాధ, పుప్పాల శ్రీరామ్ సుబ్బయ్య, రమేష్, సోమశేఖర్, కొంగనపల్లె విజయ్ మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 15



పులివెందుల పట్టణంలోని పార్వతి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాథునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

వేంపల్లి సీహెచ్‌సీలో ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

-తలసేమియా, సికిల్ సెల్ అనీమియా గుర్తింపునకు ఉచిత స్క్రీనింగ్..

గర్భిణులకు అవగాహన





వేంపల్లె అక్టోబర్ 15 (కదిలించే వార్త):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 'వికసిత భారత్ ఏ2047' లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వేంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో బుధవారం 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాతా శిశు ఆరోగ్య సేవలు, గర్భిణులకు వైద్య పరీక్షలు, రోగనిరోధక టీకాలు, పోషకాహారంపై అవగాహన, కంటి, చెవి, ముక్కు గొంతు, దంత వైద్య సేవలు, వృద్ధుల సంరక్షణ, అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) స్క్రీనింగ్ నిర్వహించారు. అధిక రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్నవారిలో వ్యాధి సంబంధిత సమస్యలను గుర్తించడంతోపాటు క్షయవ్యాధి (టీబీ) నిర్ధారణ పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు.అదేవిధంగా, డీబీటీ--ఉమ్మీద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, నవజాత శిశువుల్లో జీవక్రియ సంబంధిత రుగ్మతలను ముందస్తుగా గుర్తించేందుకు ఉచిత స్క్రీనింగ్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ జోయెల్ వెస్లీ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రెసిల్లా, డాక్టర్ శుభాషిణి సమన్వయంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేంపల్లి మండల అధికారి కుళ్లాయమ్మ హాజరయ్యారు. కడప జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ హిమాదేవి, డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆరిఫ్ సహకారం అందించారు.డీబీటీ--ఉమ్మీద్ ప్రాజెక్టు బృందానికి చెందిన షహీనా, సయ్యద్ బాషా, షేక్ ఆరిఫ్, రంజిత, భరత్ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.వ్యాధులను ముందుగానే గుర్తించడం, జన్యుపరమైన రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించడం, వంశపారంపర్య వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలను వివరించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. తల్లుల ఆరోగ్య పరిరక్షణతోపాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

వర్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

వెదురుకుప్పం మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు కిషన్ చంద్

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 15 అక్టోబర్



గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నక్క వర్మ గారు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా సాయం అందించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ఈ సందర్భంలో నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ నాయుడు, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, తాతిరెడ్డి జైచంద్రారెడ్డి, రాజాజీ, హరిబాబు నాయుడు మరియు ముని గురవయ్య పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారు

-ఎన్నికల సమరానికి పార్టీలు సిద్ధం!



పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 15:

పులివెందుల పరిధిలోని మూడు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ వివరాలు వెల్లడయ్యాయి.ఖరారైన వివరాల ప్రకారం ?ఈ.కొత్తపల్లి అన్ రిజర్వుడ్ (జనరల్),?యర్రబల్లి ఎస్సీ (జనరల్)?అచ్చివెల్లి బీసీ (జనరల్)గా ?రిజర్వేషన్లు ఖరారు కావడంతో పులివెందులలో ఎన్నికల సందడి మొదలైంది.బలమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో అటు కూటమి పార్టీలు,ఇటు వైఎస్సార్సీపీ నాయకులు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు.ఈ నియోజకవర్గం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి కంచుకోట కావడంతో,ఇక్కడ పట్టు సాధించేందుకు కూటమి ప్రత్యేక దృష్టి సారించింది.

డిగ్రీ ప్రవేశాలకు ఆఖరి విడత

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):



డిగ్రీ ప్రవేశాల ఫేజ్--3 ఆఖరి విడత షెడ్యూల్ విడుదలైనట్లు వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ తెలిపారు. ఈ నెల 24 నుంచి 26 వరకు రిజిస్ట్రేషన్లు, 25 నుంచి 27 వరకు ధ్రువపత్రాల పరిశీలన, 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉందన్నారు. 28న ఆప్షన్ల మార్పు, 30న సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. నవంబరు 2లోగా కళాశాలల్లో చేరాలని సూచించారు.కళాశాలలో బీఎస్సీ రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, గణితం, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ చరిత్ర కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు ప్రవేశం పొందని విద్యార్థులు, స్టైడింగ్ కోరుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9491947599, 9492411181 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ

-ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-1వ వార్డు సమగ్ర అభివృద్ధే నా ప్రధాన ధ్యేయం

-పులివెందుల 1వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న ప్రతాప్ రెడ్డి

-బాలఅక్కగారి ప్రతాప్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15:



పులివెందుల పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు (పెద్ద రంగాపురం)ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలఅక్కగారి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.రానున్న పురపాలక ఎన్నికల్లో 1వ వార్డు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన పార్టీ అధిష్ఠానం వద్ద టికెట్ ఆశిస్తున్నారు.?ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవి అనుభవించడం మాత్రమే కాదని,నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు.?వార్డులో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం,మురుగునీటి పారుదల (డ్రైనేజీ) వ్యవస్థ ఆధునీకరణ,ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తానని అన్నారు.?కాలనీల్లో చీకటి సమస్య లేకుండా వీధి దీపాల సక్రమ నిర్వహణ,స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపేలా కృషి చేయడం లో ముందుంటానని పేర్కొన్నారు.ద?పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ,ప్రజా సంక్షేమానికి అంకితభావంతో సేవలందిస్తున్న తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈసారి కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ప్రతాప్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.వార్డు ప్రజల ఆశీస్సులతో,నాయకత్వ సహకారంతో వార్డును ప్రగతిపథంలో నడిపించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

ఆధ్యాత్మికంగా అమ్మవారి ఆరాధన ఉత్సవాలు

-వన విహారిణి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15



పులివెందుల పట్టణ పరిధిలో దసరా ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మికంగా ఆదివరాశక్తి ఆరాధన కొనసాగుతుండగా, మన విహారినీ దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో ఐదవ రోజు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల వర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభయ దారులచే గణపతి ఆవాహిత హోమాలు, ధన్వంతరి హోమం, మీనాక్షి హోమం తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు విహారిణి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ పది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాంల్గొని అమ్మవారి కృవకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం.. నిందితుడి అరెస్ట్, రిమాండ్

వేంపల్లె అక్టోబరు 15 (కదిలించే వార్త):

పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని మోసం చేసి, అనంతరం దాడి చేసి బెదిరించిన కేసులో నిందితుడిని వేంపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేంపల్లి పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన షేక్ అబూబకర్ సిద్ధిక్ అనే వ్యక్తి వేంపల్లికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కడప, పులివెందులలోని లాడ్జిలకు తీసుకెళ్లి ఆమెతో శారీరకంగా కలిసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం పెళ్లి చేసుకోవాలని యువతి కోరగా, ఆమెపై దాడి చేసి బెదిరించినట్లు సమాచారం.బాధితురాలి ఫిర్యాదు మేరకు వేంపల్లి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇ. తిరుపాల్ నాయక్ ఈ నెల 12న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డీఎస్పీ బి. మురళి పర్యవేక్షణలో వేంపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహులు, ఎస్ఐ ఇ. తిరుపాల్ నాయక్ తమ సిబ్బందితో కలిసి గురువారం ఉదయం 11.30 గంటలకు వేంపల్లి పట్టణంలోని అడ్డరోడ్డు సర్కిల్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేశారు.అనంతరం నిందితుడిని పులివెందుల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు. బిజెపి నాయకుడు గోపీనాథ్ రెడ్డి

తిరుపతి కదిలించే వార్త 15 అక్టోబర్



తిరుపతిలో భారతదేశ మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యన్ డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను తిరుపతిలో రాయలసీమ రంగస్థలి కళాకారులు, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్థానిక చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిన్నతనంలోని అనేక కష్టాలను అనుభవించి ఉన్నత చదువులు అభ్యసించారని గుర్తు చేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తగా దేశ శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష సేవలను అందించి మిస్సైల్స్ తయారీలో పాలుపంచుకున్నారని అదేవిధంగా ఉపగ్రహాల తయారీలో అబ్దుల్ కలాం పాత్ర కీలకమైనదని కొనియాడారు ఆయన సేవను మెచ్చిన భారత ప్రభుత్వం ఆయనను రాష్ట్రపతిగా ఎంపిక చేసిందని రాష్ట్రపతి హోదాలో కూడా అబ్దుల్ కలాం అతి సాధారణ జీవితం గడిపి దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, వ్యవస్థాపక కార్యదర్శి కేఎన్ రాజ, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్ర హనుమంతరావు, రంగస్థలి సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, తులసి రామ్ నాయుడు, మల్లారపు రవి ప్రసాద్, పోతే జనార్దన్ రెడ్డి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, విద్వాన్ కస్సా పద్మనాభం, పెరియ స్వామి రాంకుమార్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమానికి వాటర్ ట్యాంక్ ఏర్పాటు

-మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ రాజగోపాల్

కడప అక్టోబర్, 15

కదిలించే వార్త

మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా కమలాపురం నియోజ కవర్గంలోని ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. మెగా యూత్ ఫోర్స్ కమలాపురం కన్వీనర్ అబ్బన్నగారి రాజగోపాల్ విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు వాటర్ ట్యాంక్‌తో పాటు పైపుల ఫిట్టింగ్‌లను ఏర్పాటు చేయించారు. ఆశ్రమంలో విద్యార్థులకు తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ సౌకర్యం లేదని తన దృష్టికి రావడంతో రాజగోపాల్ స్పందించారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారులకు మేలు చేయడం దేవుడికి సేవ చేసినట్లేననే మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఆశ్రమ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మండల కన్వీనర్ మొటిమేర రాము, సభ్యులు చల్లా సిద్ధు, ఆరిఫ్, రాజశేఖర్, మెగా ఫ్యాన్ నరసింహ, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి నేతల కసరత్తు

-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో ఎన్నికల వ్యూహంపై చర్చ

-పాల్గొన్న జోనల్ ఇన్‌చార్జ్ దామచర్ల సత్య, ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,ఇన్చార్జులు, ముఖ్య నాయకులు

-అన్నమయ్య జిల్లా । తంబళ్లపల్లి నియోజకవర్గం । హార్సిలీ హిల్స్

కదిలించే వార్త అక్టోబర్ 15



ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొని జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్నికల పరిస్థితులు, రిజర్వేషన్ల అంశాలు, అనుసరించాల్సిన ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కూటమి నాయకులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, బీసీ జనార్దన్ రెడ్డి గారు, జోనల్ ఇన్‌చార్జ్ దామచర్ల సత్య గారు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల భాగస్వామ్యం, పటిష్టమైన ఎన్నికల ప్రణాళికతో ముందుకు సాగుతూ అన్నమయ్య జిల్లాలో కూటమి విజయానికి కృషి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

కల్పవృక్ష వాహనంపై బకాసుర వధ అలంకారంలో శ్రీ మలయప్పస్వామి కటాక్షం

తిరుమల కదిలించే వార్త 15 అక్టోబర్



తిరుమలలోని భక్తిభావంతో పరవశించిన తిరుమల.. భజనలు, కోలాటాలతో ఆధ్యాత్మిక శోభ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలిసి బకాసుర వధ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు గజరాజుల ముందు నడక, మంగళవాయిద్యాల నాదం, భక్తబృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ప్రబంధ పారాయణం నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారి కృపాకటాక్షాలు పొందారు. కల్పవృక్ష వాహనం -- కోరిన కోర్కెలు తీర్చే దివ్య వైభవం క్షీరసాగర మథనంలో ఉద్భవించిన కల్పవృక్షం కోరిన ఫలాలను ప్రసాదించే దివ్య వృక్షంగా పురాణాలు పేర్కొంటాయి. అటువంటి కల్పవృక్ష వాహనంపై స్వామివారు దర్శనమివ్వడం భక్తులకు ఐహిక శుభాలు, సకలాభీష్టాల ప్రాప్తికి ప్రతీకగా నిలుస్తుంది. రాత్రి సర్వభూపాల వాహనసేవ గురువారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలిసి సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్



నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈఓ (విద్యా, ఆరోగ్యం) గోపీనాథ్, సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల వేళ జగన్‌కు బిగ్ షాక్--బీటెక్ రవి

-20 కుటుంబాలు టిడిపిలోకి చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15



పులివెందుల మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పులివెందుల పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ క్రమంలో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పాత ప్రభుత్వ ఆనుపత్రి వెనుక వైపు 8వ వార్డుకు చెందిన కొమ్మేర విజయ్, కొమ్మేర వినోద్, దేరంగుల ఈశ్వర్‌తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. పెనుగొండ చిన్న తరుణ్ (ఆర్15 చిన్న), తూగుట్ల మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో మొత్తం 20 కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ..లి మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పులివెందులలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వస్తున్న స్పందనకు ఈ చేరికలు నిదర్శనమని పేర్కొన్నారు. 8వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కుటుంబంలో చేరడం సంతోషకరమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. పులివెందుల పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, వార్డుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, పులివెందుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు ఉ హజ్ డైరెక్టర్ మహబూబ్ బాష , కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో 9 నామినేషన్ కౌంటర్లను పరిశీలన

-డీఎస్పీ మురళి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 15



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ బి. మురళి,అర్బన్ సీఐ పురుషోత్తం రాజు, ఆర్కే వ్యాలీ సీఐ శంకర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొత్తం 9 నామినేషన్ కౌంటర్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, విధుల్లో ఉండే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ?ఎన్నికల ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు మరియు రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు



తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

జంతర్ మంతర్ ను యథావిధిగా కొనసాగించాలి

-ప్రజాస్వామ్య నిరసనలకు ఆ వేదికను కాపాడాలి: జయవర్ధన్

కడప అక్టోబర్ 15 కదిలించే వార్త

న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌ను యథావిధిగా కొనసాగించాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాలు మరియు రాజకీయ పార్టీలు శాంతియుతంగా తమ నిరసనలను వ్యక్తం చేసేందుకు జంతర్ మంతర్ ఎంతోకాలంగా ప్రధాన వేదికగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అత్యంత కీలకమైనదని, అలాంటి వేదికలపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. జంతర్ మంతర్ ప్రదేశం బిజెపి ఆస్తి కాదని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుకొనడానికి ఒక ప్రదేశమని వారు తెలిపారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తప్పించాలని కోరుతూ గత కొ త కాలంగా జరుగుతున్నటువంటి ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం భయపడి జంతర్ మంతర్ ను రద్దు చేసినట్లు కేంద్ర ప్రకటించడం సిగ్గుచేటును వారు వాపోయారు.జంతర్ మంతర్‌ను యథావిధిగా కొనసాగిస్తూ, ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని జయవర్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జంతర్ మంతర్ వెళ్లిన విద్యార్థి నాయకుల పై తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటు అని, తప్పుడు కేసులకు ఉద్యమం ఆగిపోతుందని అనుకోవడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం, దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు రాజేంద్రప్రసాద్, అఖిల్ పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి అన్యాక్రాంతం పై విచారణ జరపాలి.

-జిల్లా కలెక్టర్ కు ఏపీ దళిత వేదిక సిద్ధపటం మండలం అధ్యక్షులు బత్తల శివకుమార్ ఫిర్యాదు

కడప, అక్టోబర్ 15: కదిలించే వార్త

సిద్ధవటం మండలం పెద్దవల్లి గ్రామంలోని గ్రామకంఠం భూమి అన్యాక్రాంతమైందని ఆరోపిస్తూ, కడపాయపల్లె నివాసి ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరం దళిత వేదిక కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ పెద్దవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1069, గ్రామ ఎఫ్ఎంబి నంబర్ 72లో 11.57 సెంట్ల భూమి గ్రామకంఠంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే సర్వే నంబర్ 19లో 11.56 సెంట్ల భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

సదరు భూమిలో చేకూరి రామాంజనేయులు, బోడా రామయ్య, బోడగల నాగలక్ష్మీదేవికి గతంలో కొంత భూమి ఉన్నట్లు, మిగిలిన భూమిలో ఔషధ మొక్కల నర్సరీల ఏర్పాటుకు 2021లో భూమి కేటాయించినట్లు వివరించారు. గ్రామ నంబర్ 72, ఎఫ్ఎంబీ రికార్డుల ఆధారంగా భూమి వివరాలను పరిశీలించి, తప్పుడు రికార్డుల సృష్టి, భూమి అన్యాక్రాంతంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తిరుపతి జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం

-ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు

-మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

-సీసీ కెమెరాలు, డ్రోన్లతో ఎన్నికల భద్రతపై నిఘాలి

-నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

-జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బరాయుడు

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త అక్టోబర్ 15

తిరుపతి జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పై గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, జేసి ఆర్.గోవిందరావు, డిఆర్ఓ జి.నరసింహులు లతో కలసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ఇతర మౌలిక సదుపాయాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం తొలుత మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వెంకటగిరి, పుత్తూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల ఎన్నికలకు ఈ నెల 16,17,18 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు, వార్డు సభ్యుల పదవులకు వేర్వేరుగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుండగా, గ్రామ పంచాయతీ ఎన్నికలకు మూడు విడతల్లో నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. తదనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలు, వార్డులు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రిజర్వేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా గణాంకాలు, రిజర్వేషన్ నిబంధనలు, రొటేషన్ విధానాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత నామినేషన్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, నిర్దేశిత సమయంలోగా హాజరుకావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత వచ్చే నామినేషన్లను స్వీకరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద బారికేడ్లు, వాహనాల నియంత్రణ, అభ్యర్థులు మరియు ప్రతిపాదకుల ప్రవేశానికి సంబంధించిన మార్గదర్శకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు సీసీటీవీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 19వ తేదీన నామినేషన్ల పరిశీలన, 21వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపసంహరణ అనంతరం అదే రోజు సాయంత్రం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీన పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు తదితర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే అధికారులు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు లేదా ఇతరులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులకు ఇప్పటికే శిక్షణ అందించామని, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి రానున్న వారంలో సమగ్ర శిక్షణతో పాటు ప్రాయోగిక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ముందుగానే ప్రణాళికాబద్ధంగా గుర్తించినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను జిల్లా పోలీసు యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్, జిల్లా పంచాయతీ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంతో పాటు ఆర్డీఓ కార్యాలయాలు, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఎన్నికల విధులతో పాటు ఉత్సవాల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లా పోలీసు అధికారి, ఇతర ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ గత పది రోజులుగా ఎన్నికల సన్నద్ధతపై సమీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలకు సంబంధించి జిల్లా పోలీసు అధికారి తదుపరి వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ఎస్పి ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లాలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టమన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ఏర్పాటు చేసిన ఎంసీసీ బృందాలు, సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఇప్పటికే విధుల్లోకి పంపామన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తూ, సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్లను వినియోగించి భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిని గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియతో పాటు ఎన్నికలకు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రీ-పోల్ బందోబస్తు, పోలీసు బలగాల వంపిణీ, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారుల భద్రత, ఎన్నికల నియమావళి అమలు తదితర అంశాలను నిరంతరం సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజున ప్రతి పోలింగ్ కేంద్రం, పోలింగ్ బూత్ పరిసరాల్లో అవసరమైన మేరకు పోలీసు బలగాలను మోహరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డిస్పాచ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రవాణా మార్గాలు, రూట్ మొబైల్స్‌కు సంబంధించి కూడా తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరిగేందుకు పోలీసు శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతోందని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు, ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని ఎస్ పి తెలిపారు.



దేశ రక్షణ కోసం అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన క్షిపణుల (మిసైల్) రూపకర్త అబ్దుల్ కలాం

-మాజీ డిప్యూటీ మేయర్ బి ఆరీపుల్లా

కడప అక్టోబర్ 15 కదిలించే వార్త



భారతదేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ శాస్త్రవేత్తగా,నాలుగు దశాబ్దాల పాటు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ లలో శాస్త్రవేత్తగా సేవలు అందించారనీ మాజీ డిప్యూటీ మేయర్ బి ఆరీపుల్లా అన్నారు. గురువారం ఆయన అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా నివాళ్ళు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ ఎల్ $-III) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వ్యవహరించి, 1980లో 'రోహిణి' ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించారనీ గుర్తు చేసుకున్నారు. దేశ రక్షణ కోసం అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారన్నారు. 1998లో జరిగిన పోఖ్రాన్-II అణు పరీక్షలలో వ్యూహాత్మకంగా మరియు సాంకేతికంగా అత్యంత కీలకమైన పాత్ర పోషించి, భారతదేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలిపిన ఘనత అబ్దుల్ కలామ్ అన్నారు ఆయన జీవితం విద్యార్థులకు యువతకు ఆదర్శం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో,39వ డివిజన్ టీడీపీ యువనాయకులు బి.అబ్దుల్లా,తమీమ్,ఫరూఖ్, టిడిపి కమల్ , ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు

వివేకానంద విద్యా సంస్థల్లో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు





జగ్గంపేట అక్టోబర్ 15 (కదిలించే వార్త) :

భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారత మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలాం సేవలను స్మరించుకున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని, నిరంతరం కష్టపడుతూ, జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని కలాం గారి జీవితం మనకు బోధిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువతలో శాస్త్రీయ దృక్పథం, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, మానవతా విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.విద్య అనేది కేవలం డిగ్రీలు సంపాదించడానికి మాత్రమే కాకుండా, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగడానికి దోహదపడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.స్వామి వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని, క్రమశిక్షణతో చదువుతూ, ఉన్నత లక్ష్యాలను సాధించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డాక్టర్ అబ్దుల్ కలాంకి ఘన నివాళులర్పించారు.

ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా!

-జగ్గంపేట సెంటర్‌లో ప్రమాదకరంగా డ్రైనేజీ కాలువ

-హైవే అథారిటీ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



జగ్గంపేట అక్టోబర్ 15 (కదిలించే వార్త):

జగ్గంపేట సెంటర్‌లోని రామవరం వెళ్లే రహదారికి ఆనుకుని ఉన్న డ్రైనేజీ కాలువ ప్రజలకు, వాహనదారులకు ముప్పుగా మారింది. కాలువకు సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, వ్యాపారులు, పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, సెంటర్‌లోని డ్రైనేజీ కాలువ ప్రమాదకరంగా ఉండటంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. పాదచారులు సైతం కాలువను దాటే సమయంలో ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలువ వద్ద, మూతలు లేదా ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని వార్త కదనాలు వచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జగ్గంపేట ప్రాంతంలో డ్రైనేజీ, నీటి నిల్వలు, రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలు తరచుగా వస్తూనే ఉన్నాయి. హైవే అథారిటీ, సంబంధిత అధికారులు తక్షణమే డ్రైనేజీ కాలువను పరిశీలించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఏదైనా ప్రాణనష్టం జరిగిన తర్వాత స్పందించకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ కృష్ణావతార అలంకరణ లో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహా స్వామి వారు







కదిరి పట్టణం, కదిలించే వార్త, అక్టోబర్ 15:

ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము – 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 – 221066, 221366 email: endow-eokadiri@gov.in, ac_eo_kadiri@yahoo.co.in Web Site www. aptemples.ap.gov.in శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు –2026 శ్రీ కృష్ణావతార అలంకరణ శ్రీవారి ఆలయములో 11.10.2026 నుండి 20.10.2026 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును.. దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 5 రోజు నేడు 15.10.2026 వతేదిన స్వామి వారు శ్రీ కృష్ణావతార అలంకరణ లో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహా స్వామి వారు

Follow For Official more info like & follow :-

https://www.instagram.com/slns_temple_kadiri/

https://www.facebook.com/LakshmiNarasimhaSwamyKadiri

https://www.facebook.com/profile.php?idR100089703767794

Donations/ Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en-in/home search temple and type kadiri then display in Devasthanam Name...

శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు





సామర్లకోట,అక్టోబర్ 15 (కదిలించే వార్త):



సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో గల శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యశీలో 67వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు(గురువారం) లలిత త్రిపుర సుందరి దేవి అవతారం లో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తోటకూర సూర్యనారాయణ కుమారుల కుటుంబ సభ్యులచే ఏకవార రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3-00 గం.ల నుండి 5-00 గం. ల వరకు సువాసినుల చే "శ్రీ లలితా సహస్రనామ" పారాయణ ,సాయంత్రం 5-30 ని.ల నుండి కుంకుమార్చనలు,6-30 ని,లకు నిత్య పూజ నీరాజనం మంత్రపుష్పం,ప్రసాద వితరణ జరిగింది.శని వారం విద్యార్థులచే ఉదయం 7-00 గం.నుండి 8-30 వరకు సామూహిక సరస్వతి పూజలు, ఆదివారం ఉదయం 5-00నుండి 8-00 వరకు సామూహిక అష్ట లక్ష్మి పూజలు జరుగుతాయని సమితి గౌరవ అధ్యక్షులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు తోటకూర సాయి రామకృష్ణ, సమితి అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్, సభ్యులు టి వి వి సత్యనారాయణ, నువ్వుల వెంకట్రాజు, నువ్వుల బాబ్జి, నువ్వుల సూర్యచంద్రరావు, తాడాల దొరబాబు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలోఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్నోవేషన్ స్టార్టప్ అవకాశాలపై ప్రత్యేక కార్యక్రమం






గండేపల్లి,అక్టోబర్ 15 (కదిలించే వార్త):

ఆదిత్య యూనివర్శిటీలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో "ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్, స్టార్టప్ అవకాశాలపై" అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. ఎలియా తాగరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.ఎలియా తాగరం మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆలోచనలను మంచి వ్యాపారాలుగా ఎలా మార్చుకోవాలి, కొత్త ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలు, స్టార్టప్‌లను ఎలా ప్రారంభించాలి అనే విషయాలను వివరించారు. అలాగే ఎన్ సి ఐ ఈ ఇండియా ద్వారా విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలకు అందిస్తున్న వివిధ కార్యక్రమాలు,శిక్షణ మరియు సహకార అవకాశాల గురించి తెలియజేశారు.అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా,తమ ఆలోచనలతో కొత్త వ్యాపారాలను ప్రారంభించి ఇతరులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆదిత్య యూనివర్శిటీ ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్శిటీ ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి, డివ్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎమ్. శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఏ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్ పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉచిత డిఫెన్స్ శిక్షణ కార్యక్రమం వాయిదా

-ఎన్నికల అనంతరం శిక్షణ కార్యక్రమం నిర్వహణ.. యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఉచిత శిక్షణ



ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 15:--

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున, ధర్మవరం నియోజకవర్గ యువతకు ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాల కోసం నిర్వహించనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి కార్యాలయం తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంది. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, తిరుపతికి చెందిన ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రతి సంవత్సరం ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 100 మంది యువతను ఎంపిక చేసి శిక్షణ అందించాలన్నది ఈ కార్యక్రమం లక్ష్యం. ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ వంటి రక్షణ, భద్రతా రంగాల్లో ఉద్యోగాలు సాధించాలనే ఆసక్తి ఉన్న యువతకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. శారీరక దారుఢ్యం, రాత పరీక్షలు, శారీరక సామర్థ్య పరీక్షలు, ఉద్యోగ ఎంపిక ప్రక్రియపై అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం శిక్షణలో అందించనున్నారు. కాబట్టి ధర్మవరం నియోజకవర్గంలోని అర్హత, ఆసక్తి ఉన్న యువత ఈ విషయాన్ని గమనించాలని, ఎన్నికల అనంతరం శిక్షణ కార్యక్రమం నిర్వహించే వివరాలను తెలియజేస్తామని మంత్రి కార్యాలయం పేర్కొంది. వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మల్లిఖార్జున -- 7998256789 నరేంద్ర -- 9490442576

రేపు ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

-ఎన్డీఏ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారు.

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 15:--



రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ రేపు (అక్టోబరు 16) శుక్రవారం ధర్మవరం పట్టణంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ అందరికీ అందుబాటులో ఉండనున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిసి తమ సమస్యలు, వినతులను ఆయన దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉంది. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా మంత్రి కృషి చేయనున్నారు.

విజయవాడ దుర్గమ్మకు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటం విరాళం

-శ్రీకాకుళం జిల్లాకు చెందిన భక్తుడు దుర్గా శ్రీనివాస్ సమర్పణ

-494 గ్రాముల బంగారంతో నవరత్నాలతో కిరీటం తయారీ

-దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ ఈ కానుక అందజేత

కదిలించే వార్త.

అక్టోబరు 15:--



విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ భారీ కానుక అందింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ భక్తుడు సుమారు రూ.75 లక్షల విలువైన స్వర్ణ కిరీటాన్ని అమ్మవారికి విరాళంగా సమర్పించారు. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుర్మినాయుడు, పద్మావతమ్మ దంపతుల కుమారుడైన కె. దుర్గా శ్రీనివాస్ ఈ కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు. 494 గ్రాముల స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ కిరీటంలో ఎరుపు, నీలం, తెలుపు, ఆకుపచ్చ రంగుల నవరత్నాలను పొదిగారు. దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గా శ్రీనివాస్ ఈ కిరీటాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శీనానాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతోనే ఈ కానుకను సమర్పించానని, పవిత్రమైన నవరాత్రుల సమయంలో కిరీటాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు, దర్శనాల నడుమ ఈ విరాళం అందడం విశేషం.

సగరపేట దుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

జగ్గంపేట అక్టోబర్ 15 (కదిలించే వార్త):

దసరా పండుగ పురస్కరించుకొని జగ్గంపేట మండలం గొల్లల గుంట,సగరపేట దగ్గరలో వెలసిన దుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్నసమారాధన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ చిన్న ఆలయంగా వున్న ఈ దుర్గమ్మ ఆలయాన్ని 2018 లో ఆలయాన్ని వునర్నిర్మించడం జరిగిందని,గత 8 సంవత్సరాల నుండి దసరా సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో భారీగా అన్న సమారాదన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి





జగ్గంపేట, గుర్రపాలెం, సగరపేట, గొల్లలగుంట, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నసమారాధనకు విచ్చేసిన భక్తులు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా ఆలయకమిటి సభ్యులు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పిండి సద్గురు,వైస్ ప్రెసిడెంట్ గండికోట లోవరాజు, దాట్ల అప్పలరాజు, ములకి రాంబాబు,నక్క నాగబాబు, నక్క రామకృష్ణ,ములకి శివకుమార్, నక్క వెంకటేష్(వెంకీ) కనాటి వెంకన్నతదితరులు పాల్గొనడం జరిగింది.

సామూహిక ఎలుకల నివారణతో పంటలకు రక్షణ

-ఏవో జోకా అమృత

-ఏలూరులో సామూహిక ఎలుకల నివారణ,'పొలం బడి' కార్యక్రమం

ప్రత్తిపాడు,అక్టోబర్ 15 (కదిలించే వార్త) :

ప్రత్తిపాడు మండలంలోని ఏలూరు గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ, 'పొలం బడి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎలుకల వల్ల కలిగే పంట నష్టాన్ని నివారించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఎలుకల బెడదను అరికట్టేందుకు రైతులందరూ సమష్టిగా నివారణ చర్యలు చేపట్టాలని జోకా అమృత సూచించారు. ఎలుకలు ఆహార ధాన్యాలను తినడంతోపాటు అధిక మొత్తంలో ధాన్యాన్ని పాడుచేస్తాయని వివరించారు. పొలం గట్లపై కలుపు మొక్కలను తొలగించడం, గట్ల పరిమాణాన్ని తగ్గించడం,





వీలైనంతవరకు ఒకేసారి నాట్లు వేయడం వంటి వద్ధతులతో ఎలుకల ఆవాసాలను తగ్గించవచ్చన్నారు. పైరు తొలిదశలోనే ఎలుక బోనులు, బుట్టలను వినియోగించాలని, ఎలుకల సహజ శత్రువులైన గుడ్లగూబల సంరక్షణకు పొలాల్లో పంగల కర్రలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన నివారణ వద్ధతులను పాటించాలని, రసాయన మందుల వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది అర్జున్, వరహాలు, మణికంఠ పాల్గొన్నారు.

రైతులు సమష్టిగా ఎలుకల నివారణ చేపట్టాలి

-నాగం సుధా మాధురి

కిర్లంపూడి,అక్టోబర్ 15 (కదిలించే వార్త):

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం, కిర్లంపూడి గ్రామాల్లో నిర్వహించిన ఎలుకల నివారణ కార్యక్రమాల్లో ఆమె పాల్గొని, రైతులందరూ సమష్టిగా ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వరి పంట చిరుదశలో ఎలుకల ఉధృతి అధికంగా ఉంటుందని, వీటి కారణంగా 8 నుంచి 10 శాతం వరకు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయాలిన్ మందును 100 శాతం రాయితీపై పంపిణీ





చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 96 పాళ్ల నూకలకు 2 శాతం బ్రోమోడయాలిన్ మందు, 2 శాతం నూనె కలిపి విషపు ఎరను తయారు చేసి రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ఎన్ సీతారామమూర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటలక్ష్మి, మణికంఠ, మంజూష, రమ్యతో పాటు వలువురు రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

-రైతులకు ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

-కే.గోపాలపురంలో ఆయిల్‌పామ్ తోటల విస్తీర్ణ మహోత్సవం

గండేపల్లి అక్టోబర్ 15 (కదిలించే వార్త):

రైతులు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన పెంచుకొని, ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పెద్దాపురం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఏ.ఎస్. ప్రకాశ్ సూచించారు. ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా గండేవల్లి మండలం కే.గోపాలపురం గ్రామంలో గురువారం ఆయిల్‌పామ్ తోటల విస్తీర్ణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశ్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు ప్రాముఖ్యత, అనుసరించాల్సిన పద్ధతులు, గెలల కోతలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలపై రైతులకు వివరించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఆయన





వివరించారు. హెక్టారుకు మొక్కల కోసం రూ.29,000, ఎరువుల కోసం రూ.5,250, అంతర పంటల సాగుకు రూ.5,250 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాలకు పైబడిన భూమి కలిగిన రైతులకు బోరుబావి ఏర్పాటుకు రూ.50,000 రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏ పార్టీ అభ్యర్థికి మేయర్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేస్తాం

-స్పష్టం చేసిన ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే దగ్గుపాటి, పూల నాగరాజు

-అభ్యర్థుల ఎంపికపై అర్బన్ టీడీపీ కార్యాలయంలో కీలక సమావేశం

-ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయి.. ఏరాసు ప్రతాప్ రెడ్డి

-ఎమ్మెల్యే కంటే మేయర్ కు అత్యధిక మెజారిటీ ఉంటుందన్న దగ్గుపాటి

-వైసీపీని ఈ ఎన్నికల్లో నామరూపం లేకుండా చేస్తారన్న పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఏ పార్టీ వారికి ఇచ్చినా.. కలిసికట్టుగా పనిచేస్తామని ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి అర్బన్ టిడిపి కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దేవేంద్రప్ప, అర్బన్ నియోజకవర్గానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. పొత్తులో భాగంగా బిజెపికి ఎన్ని స్థానాలు ఇవ్వాలి, జనసేనకు ఎన్ని ఇవ్వాలన్న అంశాల గురించి చర్చించారు. అలాగే మేయర్ అభ్యర్థి ఎంపికపై కూడా పార్టీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అభ్యర్థి ఎవరన్నది ఇవాళ రాత్రి లేదా శుక్రవారానికి స్పష్టత వస్తుందని చెప్పారు. ఏ పార్టీ అభ్యర్థికి మేయర్ పదవి వచ్చినా అంతా కలిసికట్టుగా పనిచేస్తామని మేయర్ తో పాటు 62 కు 62 డివిజన్లలోనూ గెలుస్తామని అన్నారు. గతంలో లాగా అరాచకాలతో ఎన్నికలు జరగవని.. నిష్పక్షపాతంగా ఉంటాయన్నారు. పోలీసులపై కూడా ఎలాంటి ఒత్తిడి





ఉండదన్నారు. తాము అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చామని ఎన్నికల్లో ఇవే అంశాలని ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. వైసిపి ఇప్పటికే ఓటమి భయంతో తమకు రక్షణ కావాలని కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. మూడు పార్టీల నాయకులు కలిసి అభ్యర్థులు ఎంపిక పై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మేయర్ తో పాటు 62 డివిజన్లలో ఎవరెవరు పోటీ చేయాలన్న దానిపై ఇప్పటికే ఒక స్పష్టత వచ్చిందన్నారు. మా మూడు పార్టీలలో ఎవరికి మేయర్ స్థానాన్ని కేటాయించినా అందరం కలిసికట్టుగానే పని చేస్తామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి చేశాం కాబట్టి.. కచ్చితంగా భారీ విజయం సాధిస్తామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కంటే నగరంలో మేయర్ స్థానానికి ఈసారి ఎక్కువ మెజారిటీ ఉంటుందన్నారు. గొడ్డలి పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు కూడా లేదన్నారు. గతంలో వారు ఎన్నికలను ఎలా నిర్వహించారో అందరూ చూశారన్నారు. కనీసం ఏజెంట్లు కూడా లేకుండా పోలింగ్ బూత్ లలో ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. ఈసారి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా రాష్ట్రంతో పాటు అనంతపురం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని.. 25 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు కూడా వచ్చాయన్నారు. తాము చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటు అడుగుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ బీజేపీ, జనసేన, టిడిపి పార్టీలు సమిష్టిగా నిర్ణయం తీసుకున్న తర్వాతనే అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. వందకు వంద శాతం విజయం సాధించే వారికే స్థానాలు ఉంటాయన్నారు. ఎవరికి టికెట్లు వచ్చినా అందరం సమిష్టిగా పని చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం అరాచక పాలన పోవాలన్న ఉద్దేశంతో గత ఎన్నికల్లో 94% స్ట్రైక్ రేటుతో విజయాన్ని అందించారన్నారు. ఈసారి వందకు వందశాతం స్ట్రైక్ రేట్ ఉంటుందన్నారు. అసలు వైసీపీ అనే రాజకీయ పార్టీ ఉండకూడదన్న విధంగా ప్రజల తీర్పు ఉంటుందని పూల నాగరాజు అన్నారు.

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహణ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు, అనంతపురం జిల్లా ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ కేశవ రెడ్డి, కురుబ కార్పొరేషన్ చైర్మన్, అనంతపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు దేవేంద్రప్ప, సింగనమల నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు సుబ్బారెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, టీడీపీ నాయకులు రామలింగారెడ్డిలు మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



యువతకు నిరంతర స్ఫూర్తిప్రదాత ఏపీజే అబ్దుల్ కలాం

-కలాం జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
-అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా కలాం జయంతి వేడుకలు
-దేశ ప్రగతికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి కలాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి.. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శాస్త్రవేత్తగా దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా.. రాష్ట్రపతిగా ఆ పదవికే వన్నె



తెచ్చిన గొప్ప వ్యక్తి కలాం అని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే నిరాడంబరతకు కలాం గారే నిలువెత్తు నిదర్శనమన్నారు. కలలు కనండి.. వాటిని నిజం చేసుకోవడానికి



నిరంతరం శ్రమించండి అని ఆయన చెప్పిన మాటలు నేటికీ కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా ఉంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత కలాం జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

మేయర్ స్థానంతో పాటు అధిక వార్డులను కైవసం చేసుకుంటాం

-టీడీపీ నుండి వైసీపీ లోకి వలసలు మొదలైనాయి
-వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
-జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో టీడీపీ సీనియర్ నేత లింగన్నతోపాటు పలువురు వైసీపీ లోకి చేరిక

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో నగర మేయర్ స్థానంతో పాటు అత్యధిక కార్పొరేటర్ స్థానాలు కైవసం చేసుకుంటామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని నవోదయ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు లింగన్న విజయ్ కుమార్ విశ్వనాథ్ లతోపాటు పలువురు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబి రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ లో చేరారు.వారికి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు



సమీపిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున టీడీపీ నేతలు వైసీపీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు.నగరంలో కూటమి పాలనలో దౌర్జన్యాలు,అరాచకాలతో విసిగి పోయి టీడీపీ నుండి ఆ పార్టీ నేతలు బయటకు వస్తున్నారన్నారు.అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం, ఒక్క పింఛన్ కూడా రెండున్నరేళ్లలో ఇవ్వకపోవడం, నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తుండటం,సరైన గుర్తింపు ఇవ్వకపోవడం వంటి అనేక అంశాలలో నచ్చని టీడీపీ నేతలు వైసీపీ లోకి



వచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారు.పార్టీలో చేరిన వారికి రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవి,రామ్మూర్తి ,లిఖిత ,శ్రీలేఖ ,రామలింగమ్మ ,ఈశ్వరమ్మ ,రాములమ్మ ,లలిత , ఉమా పుష్ప తదితరులు వైసీపీలో చేరారు.కార్యక్రమంలో ,మాజీ కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు ,సీనియర్ నాయకుల లింగాల రమేష్ ,బెస్త తిరుపాల్ ,సాకే చిరంజీవి,హుస్సేన్,శ్రీనివాసులు,గుజ్జుల రామంజి ,స్టూడియో బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు హ్యాండ్ బుక్ లో మార్గదర్శకాల మేరకు సజావుగా నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ జరిగేలా ఆర్ఓ, ఎఆర్వోలు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 15 :

నిన్న అక్టోబర్ 14న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలపై షెడ్యూల్ విడుదల అయిందని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినదని, ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో నిష్పక్ష పాతంగా చేపట్టాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ుురువారం నగరంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, మండల ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఎఆర్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ ఎన్నికలు ఎంపిటిసి, జడ్పీటీసీ - 2026కి సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు మాత్రమే ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, సొంతంగా నిర్ణయాలు, ఊహలకు తావు ఇవ్వారాదని ఆర్ఓ, ఎఆర్ఓలను ఉద్దేశించి అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలు, రూల్‌బుక్‌ను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఎన్నికలు చట్టబద్ధమైన ప్రక్రియ కాబట్టి అధికారులు తమ వ్యక్తిగత అభిప్రాయాలు, సాధారణ అవగాహన లేదా గత ఎన్నికల అనుభవాల ఆధారంగా కొత్త విధానాలు అమలు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని సంబంధిత రూల్‌బుక్, సర్కులర్లు, అధికారిక మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు ముందుగా రూల్‌బుక్‌ను పూర్తిగా చదివి, సందేహాలు వచ్చినప్పుడు అందులోని సూచనలు వరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి రిటర్నింగ్ అధికారి తన



పరిధిలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, తుది బాధ్యత కూడా సంబంధిత అధికారిదేనని పేర్కొన్నారు. మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒకే అధికారికి ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ బాధ్యతలు కేటాయించబడితే, ఒకే రోజున రెండు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేసి విధుల పునర్విభజన చేస్తామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు అందరూ పని చేయాలని, చాలా మంది ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉంటారని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలపై అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సిఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడిన అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను పక్కాగా చూసుకోవాలి

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..
-నగర పాలక సంస్థలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలను వరిశీలన చేసిన జిల్లా కలెక్టర్..

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను వక్కాగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నగర పాలక సంస్థలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఓ) కార్యాలయాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలన చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ నిమిత్తం మున్సిపల్ ఆఫీస్‌లో 8 మరియు ఆర్ట్స్ కాలేజీలో 9 చొప్పున రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలను (ఆర్ఓ ఆఫీస్ లు) ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను



జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం లా అండ్ ఆర్డర్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పక్కాగా చూసుకోవాలని డి.ఎస్.పిని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ప్రవేశ మార్గాలు, ఇతర ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా తగిన



చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. పారదర్శకత కోసం ఆయా కేంద్రాల వద్ద సీసీ టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..

-ఏపీ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ..
- సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత
-అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్..
-పెన్షన్ అదాలత్‌కు విశేష స్పందన
- రెండో రోజు 75 పెన్షన్, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ..
-160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం..

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 15:









ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎ.పి. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్), ఆంధ్రప్రదేశ్ శ్రీమతి శాంతి ప్రియ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెండవ రోజు గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెన్షనర్లు, ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పెద్దలను గౌరవించే సమాజం గొప్ప సమాజంగా నిలుస్తోందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది తమ సేవా కాలంలో ప్రభుత్వానికి అందించిన సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. జిల్లాలోని పెన్షనర్ల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప చొరవ అని ప్రశంసించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఈ తరహా కార్యక్రమం తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియ మాట్లాడుతూ, పెన్షనర్లు, జీపీఎఫ్ చందాదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఈ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో 75 పెన్షన్ అథరైజేషన్లు, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెన్షన్, జీపీఎఫ్, సీఎఫ్ఎంఎస్‌కు సంబంధించిన 160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం అందించినట్లు తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమకు రావాల్సిన ప్రయోజనాలను పొందేలా చూడటంతో పాటు, ప్రస్తుతం సేవలో ఉన్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియతోపాటు, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పెన్షనర్లు, ఉద్యోగులకు అందించిన సేవలను ప్రశంసిస్తూ ప్రభుత్వ కళాశాలల రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ (+జ=నూ), అనంతపురం పెన్షనర్స్ అసోసియేషన్, ూూూూ ప్రతినిధులు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రెసిడ్యువల్ బ్యాలెన్స్‌లకు సంబంధించి ఏజీ కార్యాలయం స్వయంగా చొరవ తీసుకుని, సంబంధిత వివరాలను పరిశీలించి, అర్హులైన చందాదారులకు అథరైజేషన్లు జారీ చేయడం అసాధారణమైన విషయమని వారు ప్రశంసించారు. ఉద్యోగులు స్వయంగా అభ్యర్థనలు సమర్పించకపోయినా, ఇలాంటి పెండింగ్ సమస్యలను గుర్తించి వరిష్కరించేందుకు ఏజీ కార్యాలయం ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పెన్షనర్లు, ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏజీ కార్యాలయం చూపిన ఈ చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ేకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలను వరిష్కరించేందుకు చేవట్టిన ఈ కార్యక్రమం విశేష విజయాన్ని సాధించింది. పెన్షన్, జీపీఎఫ్ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడం, పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్ష్యాలకు ఈ అదాలత్ ఒక ముఖ్యమైనముందడుగుగా నిలిచింది. - ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ట్రెజరీ డి.డి. రమణయ్య, సత్యసాయి జిల్లా డిడి నాగరాజారావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టీ.విజయకుమార్, సీనియర్ ఏవోలు వెంకా సురేష్, రమేష్, ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ఐక్యత కోసమే





-ఈరోజు ఐపీఎల్ తరహాలో కలర్ టీషర్ట్స్ ప్రారంభోత్సవం
-శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెరర్ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం
-టోర్నమెంట్లో మొత్తం 30 ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు
-మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 15 :

అనంతపురం నగరంలోని జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం నందు ఈరోజు గురువారం ఐపీఎల్ తరహాలో జరగనున్న ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ కలర్ టీ షర్ట్ లు ప్రారంభోత్సవం జరిగింది కలర్ టీ షర్టులను రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి లాంచనంగా కలర్ టీషర్టులను ప్రారంభించి ఉద్యోగస్తుల క్రికెట్ టీం కెప్టెన్లకు అందజేశారు టీ షర్ట్ ప్రారంభోత్సవం అనంతరం మచ్చా రామలింగారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్థాపించి జిల్లా ప్రజలకు విద్య, వైద్య క్రీడారంగంలో విశేష సేవలు అందించిన శ్రీ విన్సెంట్ ఫెరర్ జ్ఞాపకార్థం అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానం నందు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెరర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానం నందు అక్టోబర్ 17న ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ వివరించారు. ఈ ఏడాది నిర్వహించడం ద్వారా జిల్లాలో 25వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ టోర్నమెంట్ గా ఉద్యోగస్తులు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని విన్సెంట్ ఫెరర్ పేరు మీద 25 సంవత్సరాలుగా ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు టీ షర్ట్ ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడిన మచ్చ రామలింగారెడ్డి టోర్నమెంట్ కు సంబంధించిన పలు అంశాలను వివరించారు ఈ కార్యక్రమంలో మచ్చా రామలింగారెడ్డితో ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు సభ్యులు వెంకట్, రఘు, ఎంప్లాయిస్ క్రికెట్ జట్టు కెప్టెన్లు జయరామ్ రెడ్డి, వర్ల శంకర్, మారుతి, సతీష్, రవి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు ఐపీఎల్ తరహాలో ఉద్యోగస్తులకు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ అనంతపురం పేరుతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 డిపార్ట్మెంట్లు ఉద్యోగస్తులు క్రికెట్ పట్ల ఆసక్తితో ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని కేవలం సెలవు దినాల్లో మాత్రమే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందనీయమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు మొదటి మ్యాచ్ ఈనెల 17వ తారీఖున ప్రారంభిస్తామని 18వ తారీఖున కూడా పోటీలు ఆర్డిటి స్టేడియం నందు జరుగుతాయని మచ్చ రామలింగారెడ్డి వివరించారు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న టోర్నమెంట్ లో . పాల్గొనే ఉద్యోగస్తులకు కలర్ టీ షర్ట్ లు అందజేయడం జరిగింది అని,మచ్చ రామలింగారెడ్డి తెలిపారు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ . సెల్ ఫోన్ నెంబర్ 9490062555

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710